నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 331 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 18 మంగళవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## విద్యార్థులకు పండ్ల పంపిణీ



నారాయణపేట,ఫిబ్రవరి 17, ( నగరనిజం):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రైతు బాంధవుడు అపర భగీరథుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 71 వ పుట్టినరోజు సందర్భంగా పసుపుల గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యం. నరసింహారెడ్డి మరియు గ్రామ పెద్దలు తిమ్మప్ప గౌడ్ నరసింహులు గౌడ్ బాలరాజు గౌడ్ వెంకటయ్య గౌడ్ రాజ వర్ధన్ రెడ్డి ఆశప్ప సతీష్ రమేష్ అంజయ్య గౌడ్. మహేష్ జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొని మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ప్రియ శిష్యుడిని సన్మానించిన శ్రీ సంపూర్ణానందగిరి స్వామి

### కొండా పరమేష్ గౌడ్ ను శాలువా కప్పి తెలంగాణ సన్మానించిన శ్రీ లలితాంబికా పీఠాధిపతి





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):ఎక్కడైనా గురువులను శిష్యుడు సన్మానించడం సర్వసాధారణం. కానీ సాక్షాత్తు పీఠాధిపతి, అందునా తాను అమితంగా అభిమానించి పూజించే గురువు తమ ఇంటికి విచ్చేసి తననే ఘనంగా సన్మానిస్తే ఆ శిష్యుడి జీవితం ధన్యమైనట్లే. అలాంటి అరుదైన ఘటనే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో ఆదివారం నాడు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ తొండుపల్లిలో నిర్మించుకున్న నూతన గృహప్రవేశ మహోత్సవానికి శ్రీ లలితాంబికా పీఠాధిపతి అయిన శ్రీ సంపూర్ణానందగిరి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన సంపూర్ణనందగిరి స్వామి తన ప్రియ శిష్యుడైన కొండా పరమేష్ గౌడ్ ను అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించడం ఈ వేడుకలో హైలెట్ గా నిలిచింది. పీఠాధిపతి అయిన తమ గురువు గృహప్రవేశ వేడుకకు హాజరుకావడమే కాకుండా తనను శాలువా కప్పి ఘనంగా సన్మానించడం పట్ల పరమేష్ గౌడ్ ఆనందంతో పొంగిపోయారు.

## ఘనంగా నందనం దివాకర్ జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17,( నగర నిజం):బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ జన్మదిన వేడుకలు సోమవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి నగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి. జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం. పాల్గొని పుష్పగుచ్చం అందించే శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నందనం దివాకర్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి కార్యకర్తలకు అభిమానులకు నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ బాపు కేసీఆర్

- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ
- ఒక ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నారాయణపేట,ఫిబ్రవరి 17, (నగరనిజం): తెలంగాణ రాష్ట్ర బాపు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు అని మరికల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య ఆధ్వర్యంలో కేక్ ను జడ్పీ మాజీ సురేఖ కట్ చేశారు. ఈ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నారాయణపేట వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల సురిటి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, మరికల్ మాజీ సర్పంచ్ కాస్తే గోవర్ధన్, కృష్ణారెడ్డి, అచ్చు శ్రీనివాసులు, ఎలిగండ్ల హుస్సేన్ రాకుండా రాజేందర్ రెడ్డి, మాజీ మైనార్టీ కోషన్స్ సభ్యులు మతిన్ సెట్, మాజీ ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ సర్పంచ్ రవికుమార్, అనిమిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వాడలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ



నారాయణపేట,ఫిబ్రవరి 17, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ బాపు మాజీ ముఖ్యమంత్రి 71 వ జన్మదిన వేడుకలను ధన్వాడ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ధన్వాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మురళీధర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలు అందరి నోట వినిపిస్తుందన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు సుధీర్ కుమార్ రావు, మల్లేష్ గౌడ్, శాంతి కుమార్,గౌని శ్రీనివాసులు, మహమ్మద్ నాసర్, కమురుద్దీన్, సునీల్ రెడ్డి, శివారెడ్డి, రఫీ దిన్, నర్సింలు, మంది పల్లి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, తిరుపతయ్య,బాలయ్య, కాంత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, గండి బాలరాజు, వెంకటయ్య శ్రీనివాసులు బాలయ్య రామకృష్ణారెడ్డి,వెంకటయ్య నర్సింలు నాయుడు, మోహన్ రెడ్డి, సంతోష్ నాయక్ కిషన్ నాయక్ శ్రీనివాసులు,నర్సింలు, మలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధిలో " "మీ మార్క్ " చూపించండి - శివన్న సైన్యం





నారాయణపేట,ఫిబ్రవరి 17, ( నగర నిజం): సోమవారం రోజున నూతనంగా నారాయణపేట మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వహించేందుకు వచ్చిన భోగేశ్వరును "శివన్న సైన్యం" పరిచయం చేసుకుంటూ, స్వాగతిస్తూనే... నగరంలోని సమస్యలను ఏకరువు పెడుతూ.. స్వతంత్ర నిర్ణయ (ఎవరి ఒత్తిడి లేని) మీ అధికార పాలనలో.. "మీ మార్క్" చూపించాలని కోరుకుంటూ... మెమొరండం సమర్పించడం జరిగింది. ఇట్టి సందర్భంగా "శివన్న సైన్యం" సభ్యులు నారాయణపేట గత గణచరిత్రను పరిచయం చేస్తూ... మొదట నారాయణపేట నగర మున్సిపాలిటీ హైదరాబాద్ మున్సిపాలిటీ తర్వాత.. ఏర్పడ్డ మొట్టమొదటి మున్సిపాలిటీగా.., నవాబ్ పాలనలోనే ఆర్థిక, సామాజిక, రాజకీయ, ధార్మిక మరియు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సత్తా చాటి ,మన నగరం పట్టు వస్త్రాలకు, మేలిమి బంగారానికి, పెట్టింది పేరని మరియు ప్రామాణికతకు నాణ్యతకు మనకు సాటి ఎవ్వరు? లేరన్న చందంగా ఉండడంతో... ఆనాటి "నవాబు" మా నారాయణపేట అభివృద్ధి, ఐశ్వర్యాన్ని చూసి, "నారాయణపేట్ - సోనేక దేట్ " అని అభివర్ణించారంటే.. "నారాయణపేట - బంగారపు తోట" అర్థంవచ్చేలా... అభివర్ణించడం జరిగిందని, "శివన్న సైన్యం" తెలపడం జరిగింది. గత చరిత్రపుటలు తిరగవేసుకుంటూ......1930 లోనే విద్యుత్ బల్బులతో, సినిమా థియేటర్ తో మరియు 1956 లోనే నగర మెయిన్ రోడ్డు "సిమెంట్ రోడ్డు" తో మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, లాంటి ప్రాంతాలతో వ్యాపార సంబంధాలు ఉండేవని అందులకే వివిధ ఐదు భాషలకు కేంద్రమై (తెలుగు, కన్నడ, మరాఠీ, హిందీ ఉర్దూ మీడియాలతో ఉన్న పాఠశాల లతో) నిలిచిందని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివన్నసైన్యం సభ్యులు కురువ మనోజ్, బండి ఆనంద్, జరంగు రాము, కార్తీక్, అభిలాష్, హర్షవర్ధన్ రెడ్డి, మసి పవన్, హస్ను దిన్ , ఇతరతులు పాల్గొన్నారు. పట్టిపీడిస్తున్న

- **నగర సమస్యలు:**

1). నగర రోడ్డు విస్తరణ జరిగిన... ఆ జాగాలనుసెట్ బ్యాక్ జాగలను వ్యాపారస్తులు కబ్జాకు గురి చేసుకుంటూ వాహనదారులకు పాదాచారులకు ఇబ్బంది పెట్టడాన్ని అరికట్టాలి. 2). సైన్స్ పార్క్, చిల్డ్రన్స్ పార్క్, వివేకానంద పార్క్, బీసీ కాలనీ పార్క్ లు ప్రజలకు ఆలాదం పంచేలావిరసిల్లె లాకాకుండా., మరియు మరుగుదొడ్లు మరుగున పడే విధంగా.., పిల్లలు ఆడుకునే పరికరాలు పనికిరాకుండా.., విద్యుత్ లైట్లు వెలుగు పంచకుండా.., ప్రస్తుతం పార్కులు మొత్తం బోసిపోయి కనబడుతూ... వాటి నిర్వహణ (మెయింటెనెన్స్) మరియు సమయ వేళలు పాటించేల చూడాలని... 3). స్మశాన వాటికలో సౌకర్యార్థం కోసం మొట్టమొదట మొదలెట్టి, సంస్కరించిన కుంభం శివకుమార్ రెడ్డి తదుపరి పురపాలక శాఖ లక్షల నిధులు వెచ్చించి, నిర్వణ (మెయింటెనెన్స్) గాలికి వదిలేసి లోపం స్పష్టంగా కనబడేలా పశువులు, మేకలు వచ్చిన.. పట్టించుకునే నాథుడేలేక , పచ్చ గడ్డి, పూల మొక్కలకు నీటిని పట్టే నాధుడు కరువయ్యారని వాపోతూ వెంటనే చర్యలు గైకొనమని.... 4). చుట్టుపక్క ప్రాంతాల నుంచి వస్తున్న జనాలకు ముఖ్యంగా మహిళ లు పడుతున్న పాట్లు వర్ణనాతీతమని సిగ్గుమానం, వదిలి మూత్రశాలలు లేక జనసంచారంలో ఒకరినికొకరు దాపునిలిచి విసర్జించడం అవమానంగా ఉంది వెంటనే పాత బస్టాండ్ చిన్నపిల్లల ఆస్పత్రి ప్రక్కన నిర్మాణం చేపట్టి మరియు సరాఫ్ బజార్ నందు నిర్మానం చేసిన మూత్రశాలను వెంటనే అందుబాటులోకి తేవాలని.... 5) వార్డ్ నెంబర్ 13 నందు వెంకటేశ్వర టెంపుల్ దగ్గర ఉన్న గుట్ట ప్రాంతానికి నీట సమస్య తీర్చేందుకు వేసిన బోర్వెల్ కు వెంటనే మోటర్ బిగించి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని.... 5). వార్డ్ ఆఫీసర్లకు ఉన్న విధులు ("సిటిజన్ చార్ట్") వార్డు ప్రజలకు తెలిసేలా ఉంచాలని.... 6).టీఎంసీ ఆర్ పి ల ద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాల పై (మహిళా క్యాంటీన్లు, సోలార్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంకులు, ప్రైవేటు బస్సుల నిర్వణల పై) అవగాహన కల్పించాలి 7). మహిళా పొదుపు సంఘాల సభ్యులను ప్రోత్సహిస్తూ తమ కాళ్ళ మీద తాము నిలబడేలా... ఆర్థికంగా ప్రోత్సకాలందిస్తూ బ్యాంకుల ద్వారా అందించిన మొత్తం రుణాలు సకాలంలో కట్టలేక, ఇబ్బందు పడుతున్న మహిళా సంఘాల కు (వన్ టైం సెటిల్మెంట్) ద్వారా 75%(రిబేట్)చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వార్డుల వారిగా సంఘాలను గుర్తించి, అర్హుల జాబితా (బ్యాంకులవారీగా) తయారుచేసి, లబ్ధి చేకూర్చేలా టీఎంసీ, ఆర్ పి ఎస్ కృషిచేయాల్సిందిగా కోరనైనది. 8). మార్చు నెలలో జరిగే "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" ఘనంగా జరిగే విధంగా.. మహిళా శాసన సభ్యురాలు పర్ణిక రెడ్డి తో మహిళా సంఘం అభ్యున్నతికి పనిచేసిన75% రిబేట్ చేయించిన ఆర్పీలను, గ్రూప్ లీడర్లను ప్రోత్సాహకాలు అందించే మున్సిపాలిటీ పరంగా చేపట్టాలని కోరనైనది.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

- ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు స్పీకర్ కు నరేందర్ కృతజ్ఞతలు



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సోమవారం నాడు స్పీకర్ నివాసానికి వెళ్లిన నరేందర్.... రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గడ్డం ప్రసాద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్లుగా వర్గీకరణ లక్ష్యసాధన కోసం మాదిగలు అలుపెరుగని పోరాటం సాగిస్తున్నారని నరేందర్ స్పీకర్ దృష్టికి తెచ్చారు. అయితే మూడు దశాబ్దాల మాదిగల కలను నెరవేరుస్తూ దేశంలోనే తొలి రాష్ట్రంగా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. మాదిగల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకుగాను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి నరేందర్ కృతజ్ఞతలు చెప్పారు.

# సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,ఫిబ్రవరి 17, (నగరనిజం): ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# శ్రీ శివరామకృష్ణ దేవాలయాన్ని సందర్శించిన బుక్క వేణుగోపాల్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్ పూర్ లోని శ్రీ శివరామకృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. బండ్లగూడ జాగిర్ పరిధిలోని శ్రీ శివ రామకృష్ణ దేవాలయంలో దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేకం సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా నేత నానావాల్ కుమార్ యాదవ్ తదితర నేతలు శ్రీ శివరామకృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ కోరుకున్నారు. మరోవైపు వేడుకలకు హాజరైన బుక్క వేణుగోపాల్,నానావల్ కుమార్ కుమార్ యాదవ్ తదితర నేతలను ఆలయ కమిటీ నేతలు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

# రైతులకు పశువుల పట్ల అవగాహన



మహేశ్వరం ఫిబ్రవరి 17 (నగరనిజం)పశువుల పట్ల రైతులకు అవగాహన కల్పించడం ఎంతో సంతోషకరమని బాచుపల్లి మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామంలో పశు వైద్య అధికారి డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రైతులకు పశువ్యాధుల పట్ల అధిక పాల దిగుబడి రావడం కోసం మరిన్ని సలహాలు సూచనలు నిత్యం కొనసాగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈరమోని యాదయ్య యాదవ్, ప్రశాంత్, గణేష్ ,జంగయ్య, మాధవి, అప్సర్, ఆసిఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యారం శివరాం రెడ్డి జన్మదిన వేడుకలు

- మక్తల్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘన సన్మానం



నారాయణపేట,ఫిబ్రవరి 17, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యారం శివరాం రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే గారి నివాసంలో శివరాం రెడ్డి గారికి శాలువ తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా వాకిటి శ్రీహరి ,బీకేర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి గారు, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ గారు, మండల అధ్యక్షులు గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాపు కెసిఆర్ జన్మదిన వేడుకలు

- బంగారు తెలంగాణ నిర్మాత బాపు కెసిఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్న ప్రజలు
- బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు.
- అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణి.
- మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 నగర నిజం : వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల పెద్ద కొడుకు లాంటి కేసీఆర్ కాదనుకొని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, కష్టం తెలియకుండా రైతులకు అన్ని తానే చూసుకున్న కెసిఆర్ లేకపోవడంతొ రైతాంగంతో పాటు అన్ని రంగాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మళ్లీ కెసిఆర్ తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని, ప్రజా సమస్యల పైన గొంతెత్తి గర్జిస్తూ ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిలబడతారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, శ్రీనివాస్, మాజీ సర్పంచులు రవి, వీరయ్య, మాజీ వార్డు మెంబెర్ అశోక్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, శాంత్ కుమార్, లాజర్, షబ్బీర్, భీమ్ కుమార్, నర్సిములు, అశోక్, రాంచెంద్రీ, నరేష్, నగేష్, ప్రకాష్, అంజి, బల్వంత్, ప్రవీణ్, ప్రభు కుమార్, ఏలీయా, రాంరెడ్డి, రియాజోద్దిన్, ఖదీర్ పాషా, సయ్యద్ బాబా, మౌలానా, సుదర్శన్, నాగయ్య, మల్లేష్, వెంకటేశం, నజీర్, డప్పు రాజు, ప్రేమ్, ప్రదీప్, సునీల్, చేద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి,మాజీ మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి,ఫిబ్రవరి(17నగరనిజం)మేడ్చల్నియోజకవర్గమాజీశాసనసభ్యులుమలిపెద్దిసుధీర్రెడ్డిజన్మదినాన్నిపురస్కరించుకొని,పీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్,పీర్జాదిగూడ కార్పొరేషన్ వివిధ డివిజన్లకాంగ్రెస్ పార్టీ నాయకులువారి నివాసంలోమర్యాదపూర్వకంగాకలిసిజన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగాతుంగతుర్తి రవి,అమర్ సింగ్ మాట్లాడుతూ..... మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిలోమలిపెద్ది సుధీర్ రెడ్డి పాత్ర గణనీయంగాఉందని అన్నారు. ఆయన చేసిన అభివృద్ధి పనులుచిరస్మరణీయమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లోఆయన చేసిన కృషిని గుర్తు చేస్తూ,నియోజకవర్గ ప్రజలసమస్యల పరిష్కారానికికాంగ్రెస్ పార్టీతరపునఅన్ని విధాలుగాసహకారం అందిస్తామనితెలిపారు. మలిపెద్ది సుధీర్ రెడ్డిఆరోగ్యంగా,ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు బండిరాళ్ల భాస్కర్, నాదంగౌడ్, బండి శ్రీరాములు, వంగూరి పరమేష్, సుదర్శన్ రెడ్డి, సోమయ్య,సైదా నాయక్, కృష్ణ, కపిల్, విష్ణు,పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,ఎన్.ఎన్.కె. దుర్గ,అరుణ, అంజమ్మ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# నేలకొండపల్లిలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్ ప్రారంభం

- లారీ ఆఫీస్ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు
- ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా పఠాన్ యాకూబ్ షావలి



ఖమ్మం:ఫిబ్రవరి 17,( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి లో నేలకొండపల్లి -కూసుమంచి తిరుమలాయపాలెం మండలాల ప్రాంతీయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్ ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. నీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా సిడిసి చైర్మన్ ఎర్రబోలున సూర్యనారాయణ రెడ్డి ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ యాకుబ్ షావలి(పాషా ) హాజరైనారు. కోదాడ టౌన్ లారీ అసోసియేషన్ ఖమ్మం లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరికి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్ ప్రధాన కార్యదర్శిగా పోతన బోయిన గోపికృష్ణ సహాయ కార్యదర్శిగా షఫీ కోశాధికారిగా బానోతు ఉపేందర్ కన్వీనర్ గా రమేష్ గౌరవ సలహాదారులుగా చారి అంజయ్య శ్రీను నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి మల్ల బాబు రెడ్డి కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 గజాల ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలి

- తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలు చేయరా....?
- తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య





ఖమ్మం :ఫిబ్రవరి 17,(నగర నిజం ప్రతినిధి ):ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి కి 250 గజాల ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య డిమాండ్ చేశారు. నిన్న ఖమ్మం రూరల్ మండలం ఆటోనగర్ లో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు బత్తుల సోమయ్య కు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పదవి రావడం పట్ల ఖమ్మం జిల్లా తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారుల హక్కులు సాదించడం కోసం ఖమ్మం జిల్లాలోని ఉద్యమకారులను సమన్వయ పరచడం కోసం ఈనెల 23 న ఆదివారం నాడు 10 గంటలకు కూసుమంచిలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆద్వర్యంలో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర జేఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి కి ప్రపుల్ రామిరెడ్డి కి ప్రసాదన్న కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల సాదనలో శక్తివంచన లేకుండా నిరంతరం పోరాడుతానని అన్నారు. ఎన్నో ఆకాంక్షలతో మరెన్నో ఆశలతో కొట్లాడి సాదించుకున్న మిగులు తెలంగాణలో కోట్లాదిమంది ప్రజల త్యాగాలు అమరవీరులు ఉద్యమకారుల ఆశలు ఆకాంక్షలు కేసిఆర్ కుటుంబ పాలనలో ఆడియాశలైనాయి. నమ్మక ద్రోహం చేసిన కేసిఆర్ మీద కోపంతోనూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ అమరవీరుల కుటుంబాలను ఉద్యమకారులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని హామీ యివ్వడంతోనూ నమ్మి ప్రజలు అమరుల కుటుంబాలు ఉద్యమకారులు గంపగుత్తగా తమ ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆరు గ్యారంటీలు మంత్రి వర్గ విస్తరణ కార్పోరేషన్ల చైర్మన్ల నియామకం మూసీ మనుగడ విగ్రహాలు మార్చడం ఆర్ట్స్ లు మార్చడం అప్పులు తేవడం అంటూ హడావిడి చేస్తున్నారే తప్ప ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాల ఊసే ఎత్తడం లేదు. కేసిఆర్ మీరూ దొందూ దొందేనా అధికార పార్టీ మంత్రులారా ఒక్కసారి ఆలోచించండి. పెట్రోలు పోసుకుని భగభగ మండుతూ మాడి మసై వేగంగా వెళ్ళే రైలుకు ఎదురుగా వరుగెత్తి ఉరికొయ్యలకు వేలాడి ఇలా ఎందరో అమరుల ప్రాణ త్యాగాల వలన లాఠీలకు తూటాలకు ఎదురొడ్డి నిత్యం రోడ్లపై పోరాటాలు చేసిన ఉద్యమకారుల వలన మీకు ఈ మంత్రి పదువులు వచ్చినాయి. మీరు తీసుకుంటున్న లక్షల జీతాలు వారు సాదించిన ఫలాలు ఈ రాష్ట్రంలోని భూములు ఖనిజ సంపద ఆధాయ వనరులు అన్నీ వారి త్యాగాల ఫలితమే అని గుర్తించిన మీరు మీ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల స్థలం యింటి నిర్మాణానికి 10 లక్షల నగదు నెలకు 2500/- పెన్షన్ యిస్తామని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన హామీలను నెరపర్చమని డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా అమరవీరుల కుటుంబాలు ఉద్యకారుల హక్కుల కోసం పోరాడుతున్నామని కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా కేసిఆర్ లాగే తాత్సారా చెయ్యకుండా రాష్ట్ర ఏర్పాటు కోసం త్యాగాలు చేసి పోరాడిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బత్తుల సోమయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రసాధనలో బత్తుల సోమన్న కీలకమైన పాత్రపోషించారు. కానీ అధికారం కోసం గోడలు దూకే రాజకీయ నాయకుల స్వార్ధంతో కేసిఆర్ ఆయనకు తీరని అన్యాయం చేశారు. అయినప్పటికీ సోమన్న వెనుకడుగువేయక ఉద్యమకారులకు అండగా నిలబడి నిరంతర పోరాటం చేస్తూనే ఉన్నారు కాబట్టి మేమంతా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఉద్యమకారుల హక్కులుసాదించే వరకూ ఈ పోరాటం ఆగదని అన్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమమే శ్వాసగా ప్రజాశ్రేయస్సే తన ప్రాణంగా జీవితాంతం పోరాటాల బాటలో నడుస్తూ, సీమాంధ్ర వలసవాదుల చేతుల్లో బందించబడిన తెలంగాణ సంకెళ్ళను తెంచి తెలంగాణ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం కోసం లాఠీలకు తూటాలకు ఎదురు నిలిచి లెక్కలేనన్ని బైండోవర్ కేసులు పెట్టినా రైల్వేకేసులు పెట్టినా కేసిఆర్ తో పాటు అరెస్ట్ చేసి ఖమ్మం జిల్లా జైల్లో నెలరోజులు బందించి ఉంచినా బందులు రాస్తారోకోలు చేస్తున్న సమయంలో ఆంధ్ర పోలీసులు బారికేడ్లను తన మీదకు నెట్టి కుడికాలి పెద్దవేలు విరగ్గొట్టినా వెనుదిరగక అలుపెరగని పోరాటాలు చేసి రాష్ట్రసాధనలో ముందు నిలిచిన మా బత్తుల సోమన్నను జేఏసీ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర జేఏసి నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం సహచర ఉద్యమకారులు తమ హర్షాన్ని వ్యక్తం చేసి రాష్ట్ర జేఏసి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్స్ పంచుకున్నారు. తర్వాత ఉద్యమకారులంతా బత్తుల సోమయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి పుల్లయ్య సూర్యాపేట జిల్లా నాయకులు కోడి సైదులు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర నాయకులు తీగల రాములు ఎస్ కె అప్జల్ అంగిడి భిక్షం అంబాల రామారావు కోయ వెంకటనారాయణ ఉల్లోజు వెంకన్న కుక్క సత్యం బొల్లికొండ పాపయ్య అశోక్ సింగ్ రామాంజనేయులు తునికి పాటి చారి వద్రియా రాజేష్ నాయక్ నేలపట్ల వీరబాబు గజ్జల యల్యయ్య కుర్రి ముత్తయ్య కొత్త వెంకటరెడ్డి వడ్డెబోయిన వెంకటేశ్వర్లు కూరాపాటి కృష్ణమూర్తి ఉల్లంగి పద్మ, కల్వకుంట్ల లత లక్ష్మికాంతమ్మ గార్ల శేఖర్ కదమంచి ధనుంజయ్ నర్సింహా పి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

18 మంగళవారం,ఫిబ్రవరి,2025

# కోనాయిగూడెంలో ఘనంగా ఆంజనేయ స్వామి 16 రోజుల పండగ



ఖమ్మం :ఫిబ్రవరి 17,(నగర నిజం ప్రతినిధి):నేలకొండపల్లి మండలంకోనాయిగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి 16 రోజుల పండుగ సోమవారం వైభవంగా జరిగింది. గ్రామ నలుమూలల నుంచే కాక చుట్టు ప్రక్కల మండలాల నుంచి ప్రత్యేక వాహనాల్లో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామ పురోహితులు ఇంగువ రామకృష్ణ, శిష్య బృందం ఆధ్వర్యంలో సోమవారం పలు పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులు స్వామివారికి పాల పొంగళ్లు నిర్వహించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి నైవేద్యం అందజేశారు.అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం, పులిహోర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్తల్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట,ఫిబ్రవరి 17,( నగర నిజం ):తెలంగాణ బిఆర్ఎస్ పార్ట్ అధినేత తెలంగాన తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు మక్తల్ మండల కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లబ్రెడ్ల పంపిణీ కార్యక్రమాన్నిబిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు రాజుల ఆసిరెడ్డి లు మాట్లాడుతూ కెసిఆర్ పది సంవత్సరాల్లో తెలంగాణ ను అన్ని విధాలుగా అబివృద్ధి చేరసారు తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని వారు అన్నారు కెసిఆర్ ఆయు ఆర్యోగలతో సంతోషంగా ఉండాలని రాబోయే రోజుల్లో మళ్ళీ కెసిఆర్ సిఎం కావడం ఖాయం అన్నారు నేడు తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజానీకం గుండెల్లో స్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు కేసీఆర్ అని వారు కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలన కోసం మళ్లీ ఎదురు చూడడం జరుగుతుందని అలాంటి నాయకుని నాయకత్వంలో మనమందరం పనిచేయడం నిజంగా మన అదృష్టమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి గుడిగండ్ల మాజీ సర్పంచ్ కిష్టన్న మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేను జగ్గలి రాములు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతయ్య వెంకటేశ్వర్ రెడ్డి జూట్ల శంకరు అశోక్ కుమార్ గౌడ్ అజ్గర్ అలీ మీనన్ సాధిక్ జుట్ల సాగరు శ్రావణ్ కుమార్ సత్యనారాయణ గౌడ్ నరసింహులు నాయుడు గుంటి రఘు ఆంజనేయులు గోవింద అమ్రేష్ కురువ ఎల్లప్ప కురువ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద సీపీఐ(ఎం) ఆందోళన

- రామోజీ ఫిలింసిటీలో పొజిషన్ చూపించాలని నిరసన
- వైఎస్ఆర్ హయంలో 677 మంది పేదలకు పట్టాలు
- రామోజీ ఫిలిసిటీలో పేదలకు స్థలాలను వెంటనే ఇవ్వాలి
- పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి సీపీఐ(ఎం) వినతి
- లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 ( నగరనిజం ) : రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. 2007 సంవత్సరంలో రామోజీ ఫిలింసిటీలో 677 మంది పేదలకు ఇచ్చిన 60 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే ఇవ్వాలని సోమవారం సీపీఐ(ఎం) పార్టీ ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఇంటి స్థలాల పట్టాలు ఉన్న లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని కలిసి లబ్ధిదారులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యంపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2007 సంవత్సరంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007 సంవత్సరంలో అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8ఎకరాల 4గుంటల భూమిని నాగన్పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. దీనికి లేఅవుట్ నక్ష ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి లబ్ధిదారులను నమ్మించి కొంతమంది లబ్ధిదారుల నుంచి అప్పుడున్న అధికారులు ఇంటి పట్టాలను కూడా తీసుకున్నారన్నారు. గత 17 సంవత్సరాలుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే 2022 నవంబర్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసిన సందర్భంగా రామోజీ యాజమాన్యం సర్వే నెంబర్ 189, 203లో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని తమకు కేటాయిస్తే వేరే సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం అవసరమైన 25 ఎకరాల అసైన్డ్ భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయడానికి అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లిస్తామని రామోజీ అప్పుడున్న కలెక్టర్ కి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు కానీ నేటి వరకు అటువంటి ప్రయత్నాలు ఏవి జరగడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే రూ.5 లక్షల రూపాయల నిధులను ఇవ్వాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే రామోజీ యాజమాన్యాన్ని పిలిపించి ఆర్డీవో సమక్షంలో లబ్ధిదారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి సామెల్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పి.జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్ నర్సింహా, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, నాయకులు గూడెం అశోక, కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, పి.స్వామి, పెర్క యాదయ్య, పంది రఘు, అచ్చన రాములు, సిహెచ్ యాదయ్య, పి.దనేశ్వర్, మస్కు చరణ్, మద్దెల శ్రీకాంత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 21 న సీఎం రేవంత్ రెడ్డి పేట జిల్లాకు రాక

- పరిశీలించిన జిల్లా అధికారులు



నారాయణపేట,ఫిబ్రవరి 17,( నగరనిజం):సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్నారాయణపేట జిల్లాలో ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అప్పక్ పల్లి గ్రామ శివారులో ఎలిప్యాడ్ స్థలాన్ని మరియు పబ్లిక్ మీటింగ్ సంబంధించిన స్థలాలను పరిశీలించి పోలీస్ అధికారులకు ఎలిప్యాడ్ స్థలం దగ్గర బ్యారికెట్స్ ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ వద్ద భద్రతా ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్, సిఐ శివ శంకర్, ఎస్బి సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు రాముడు, వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 98 ఫిర్యాదులు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 98 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి నగర్ డివిజన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17, ( నగర నిజం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగా రెడ్డి నగర్ డివిజన్ లో హెచ్ఎంటి నిర్మాన్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు అనంతరం మతిస్థిమితం లేని అనాథులకు పండ్లు పంచి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కు దక్కిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో మాట ఇవ్వకపోయినా నిరుపేద జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపి రైతుబంధు, రుణమాఫీ కోసం రైతుల ఖాతాల్లో రూ. లక్ష కోట్లు వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన ఏకైక నాయకుడు కేసీఆర్. ప్రజాపాలన అంటే నిర్బంధాల పాలనా అయింది. పాలన చేతగాక, కేవలం ప్రజల దృష్టి మార్చేందుకు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఓవైపు తెలంగాణలో కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేయాలని ప్రజలు రోడ్డెక్కుతుంటే మరోవైపు రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. దేశంలో ఏ సీఎం కూడా వారానికోసారి ఢిల్లీ వెళ్లినట్టు చరిత్రలో లేదని తెలిపారు.ప్రజాపాలన అంటే నిర్బంధాల పాలన అయింది. తెలంగాణ చరిత్ర మార్చిన ఉద్యమ నాయకులు కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వెంటనే భేషరతుగా వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము, లేకుంటే తెలంగాణ సమాజమే తగిన గుణపాఠం చెబుతుంది. కుట్ర పూరితంగా కులగణన చేశారు. కులగణనను మళ్ళీ రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా వున్నారు. కేసీఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానాల ల్యాండింగ్ సమస్యకు తెర - సీఈవో ప్రదీప్ పాణికర్

- విమానాశ్రయం రన్ వే పై అధునాతన ల్యాండింగ్ సదుపాయం
- రన్ వే పై ఐఎల్ఎస్ సిస్టం కు శ్రీకారం చుట్టిన జీఎంఆర్ యాజమాన్యం
- ఐఎల్ఎస్ సిస్టంతో విమానాల ల్యాండింగ్ సమస్యలు తొలగిపోతాయన్న సీఈఓ ప్రదీప్ పాణికర్





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయంలో ప్రతికూల వాతావరణం లో విమానాల ల్యాండింగ్ సమస్యలను అధిగమించడానికి చర్యలు చేపట్టినట్లు సీఈవో ప్రదీప్ పాణికర్ ప్రకటించారు. ఇందుకోసం ప్రధాన రన్ వే పై అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇన్స్ట్రుమెంట్ లాండింగ్ సిస్టం (ఐఎల్ఎస్) ను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన ప్రకటించారు. దీంతో ఇకనుండి శంషాబాద్ విమానాశ్రయంలో ప్రతికూల వాతావరణంలో సైతం విమానాలు సేఫ్ గా ల్యాండింగ్ ప్రదీప్ పాణికర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల సేఫ్ ల్యాండింగ్ కోసం జీఎంఆర్ అధికారులు అధునాతన చర్యలు చేపట్టారు. ప్రతికూల వాతావరణం లో సైతం విమానాలు రన్ వే పై వాలిపోయేలా క్యాటగిరి 2 ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టం (ఐఎల్ఎస్) ను అందుబాటులోకి తెచ్చింది. అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏఓ) ప్రమాణాలకు అనుగుణంగా శంషాబాద్ విమానాశ్రయం రన్ వే పై ఐఎల్ఎస్ సిస్టం అమలు కోసం డైరెక్టర్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజీసీఏ) ద్వారా జీహెచ్ఐఏఎల్ అనుమతులు పొందింది. ఐఎల్ఎస్ విధానంతో వాతావరణం అనుకూలించని పరిస్థితుల్లో కూడా 300 మీటర్ల (ఆర్ వి ఆర్) దూరంలో ఉన్న రన్ వే ను సైతం పైలెట్లు సులభంగా గుర్తించి విమానాలను ల్యాండింగ్ చేసేందుకు అవకాశం ఉంటుందని ఎయిర్ పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్ వెల్లడించారు. ఈ అధునాతన నేవిగేషన్ వ్యవస్థ అమలు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ ల్యాండింగ్ సిస్టం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో విమానాశ్రయంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రధాన రన్ వే అందుబాటులో లేకున్నప్పటికీ 550 మీటర్ల ఆర్ వి ఆర్ వరకు విమానాలను సులభతరంగా ల్యాండింగ్ చేసేందుకు వీలవుతుందని సీఈఓ ప్రదీప్ పాణికర్ పేర్కొన్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇప్పటికే ప్రయాణికుల కు మెరుగైన అధునాతన సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో విమానాల ల్యాండింగ్ సమస్యలను అధిగమించడానికి ఐఎల్ఎస్ సిస్టం ఎంతగానో దోహదపడుతుందని సీఈవో ప్రదీప్ పాణికర్ అభిప్రాయపడ్డారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఐఎల్ఎస్ సిస్టం అన్నది భారతీయ విమానయాన రంగంలో కీలక పరిణామమని పేర్కొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్ ఫిబ్రవరి 17 (నగర నిజం) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు 71 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్ పైలాన్ పార్కులో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి,గుండెబోయిన వెంకటేష్ యాదవ్,తాడురి పరమేష్, ఉడుగు మల్లేశం గౌడ్, చిన్నం బాలరాజు కురుమ,కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,జె జె రెడ్డి, మెట్టు మహేష్ రెడ్డి,సుర్వి మల్లేష్ గౌడ్, అల్మాస్పేట కృష్ణ, కొయ్యడ శేఖర్,హాతర్, పాషా,వేణుగోపాల్ గౌడ్, ఎలువర్తి యాదగిరి, గంగాదేవి రమేష్,బాబు, సమిరెడ్డి జనార్దన్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం కురుమ, కే చలమంద రాజు, కేవీర్, శివగొని మహేష్ గౌడ్, మున్నా, ముషీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు వెళ్ళ లేని దుస్తుతి కాంగ్రెస్ ప్రభుత్వానిది

- పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



చౌటుప్పల్ ఫిబ్రవరి 17 (నగర నిజం) : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లాకు వెళ్తున్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు చౌటుప్పల్ లో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఉపాధ్యాయులతో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మిమ్మల్ని అన్ని విధాలుగా ఆదుకునేది భారతీయ జనతా పార్టీ ఒక్కటే ఇప్పటికే ప్రైవేటు కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ రాక గత పది సంవత్సరాలు,ఈ సంవత్సరం తో పోలిస్తే గత 11 సంవత్సరాల నుండి కళాశాలలు గడ్డు పరిస్థితిఎదుర్కొంటున్నాయి.అలాగే ఉపాధ్యాయుల పరిస్థితి వర్ణనాతీతం పాఠశాలలో, కళాశాలలో ఉపాధ్యాయుల రిటైర్మెంట్ కానీ అపాయింట్మెంట్ లేని పరిస్థితి ఏర్పడ్డది.ఈ తెలంగాణలో జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదిమోసపూరిత వాగ్దానాలతో అమలు గాని హామీలతో అధికారంలోకి రావటమే కానీ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులనే ఆలోచించకుండా అమలు గాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలు నిలదీస్తుంటే స్థానిక ఎన్నికలకు వెళ్లలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది టిఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించే స్థితిలో లేవు ఈ రెండు పార్టీల నాయకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలాతీయించారు.అందుకే నేడు ఈ తెలంగాణకి ఈ పరిస్థితి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిదీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందిమొన్న ప్రకటించిన బడ్జెట్ లో మధ్య తరగతి పేద వర్గాల తో పాటు ఉద్యోగస్తులకు ఎంతో ఊరట కల్పించే విధంగా వార్షిక ఆదాయం 12 లక్షల పైబడి నిర్ణయించినది తద్వారా ప్రతి ఉద్యోగి 50 వేల నుండి రెండు లక్షల వరకు లబ్ధి పొందుతున్నారు. బిజెపి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది.భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉత్తములు, సౌమ్యులు అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే వ్యక్తి సరోత్తమ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యలతో పాటు కళాశాలల సమస్యలు కూడా పరిష్కరించుకునే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. అత్యధికమైన మెజార్టీతో పులి సరొత్తమ రెడ్డి ని గెలిపిస్తారని గెలుస్తారని నమ్మకంతో ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, చౌటుప్పల్ మండల ఆధ్యక్షులు కైరం కొండ అశోక్, మునుగోడు కన్వీనర్ దుడల బిక్షం,ఎమ్మెల్సీ కన్వీనర్ లచ్చి రెడ్డి,దుర్గయ్య, చినుకుని మల్లేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం, పాలకూర జంగయ్య గౌడ్,ఉడగు యాదయ్య గౌడ్,రెక్కల సుధాకర్ రెడ్డి,శాగా చంద్రశేఖర్ రెడ్డి,కట్ట కృష్ణ,కడవేరు పాండు, రహదార సత్తయ్య,పాండు,పకీరు, శ్రీనివాసరెడ్డి, జాల మల్లేష్, ఉప్పగుల నాగరాజు, బుద్దా సురేష్, అల్మాస్పేట గౌతమ్, సోమ శేఖర్,తేలుకుంట్ల శ్రీధర్,నల్ల అంజయ్య,సప్పిడి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

- సమ సమాజ సేవకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- బంజారాల ఎదుగుదలకు కృషిచేసిన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్
- మూఢనమ్మకాలను వ్యతిరేకించిన మహానీయుడు.
- జంతు బలి నిషేధం కోసం కృషిచేసిన అహింసవాది
- హిందూ ధర్మాన్ని కాపాడేందుకు అడుగులు వేసిన మహోన్నత వ్యక్తి
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 నగర నిజం : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన బోధనలు, ఆచరణలను పాటిస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజారాలను చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సంత్ సేవాలాల్ జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసా వాదని కలెక్టర్ తెలిపారు. గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహానీయుడని కలెక్టర్ కొనియాడారు. అనంతపూర్ జిల్లా, గుత్తి మండలంలో జన్మించిన సేవాలాల్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో పర్యటించి బంజారాల ఎదుగుదలకు ఎంతగానో కృషిచేసి బంజారాల ఆరాధ్య దైవంగా కీర్తించబడుతున్నారని కలెక్టర్ అన్నారు. కుల, మతాలకు అతీతంగా పనిచేసిన వ్యక్తిగా అదేవిధంగా మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జంతుబలి నిషేధం కోసం కృషి చేసిన అహింసవాది అని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా హిందూ ధర్మాన్ని కాపాడుకునే దిశగా అడుగులు వేసిన మహోన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ అని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాక్ మేనేజర్ యాదగిరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా చేసిన పేట జిల్లా కలెక్టర్



నారాయణపేట,ఫిబ్రవరి 17,( నగరనిజం ):నారాయణపేట జిల్లాలోనిదమరగిద్ద మండలం పేదిరిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సరుకులు కూరగాయలను పరిశీలించి శుచీ,శుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యా బోధన,భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భోజన నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా 8,9 మరియు పదవ తరగతి విద్యార్థులతో మమేకమై అనువాల్ పరీక్ష ప్రతి ఒక్కరు 10/10 సాధించని సూచించారు. వందకు వందశాతం సాధించినప్పుడే పాఠశాల, గురువుల మరియు తమ తల్లి దండ్రుల పేర్లు నిలబెట్లాన్నారు. తనిఖీ సందర్భగా కలెక్టర్ వెంబడి మండల విద్యాధికారి మరియు పాఠశాల ఉపాధ్యావులు ఉన్నారు.

# ఘనంగా కొత్తపల్లి రామ్‌రెడ్డి దశదినకర్మ వేడుకలు



**నారాయణపేట, ఫిబ్రవరి 17,(నగరనిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో మిత్రుడు కొత్తపల్లి రాజేందర్ రెడ్డి తండ్రి కొత్తపల్లి వెంకట రాం రెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు గూప నర్సిములు,ఆకుల ఆనంద్, రాఘువేంద్ర రెడ్డి, కోయిల కొండ రఘు పాల్గొన్నారు.**

# జనహృదయనేత మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలుముల జగదీశ్వర్ రెడ్డి

- కార్యక్రమంలో పాల్గొన్న మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు చిలుముల అజయ్ రెడ్డి



మేడిపల్లి,ఫిబ్రవరి17(నగరనిజం):ప్రియతమనాయకుడుజన హృదయ నేత, మేడ్చల్నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, కో-ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడుమోదుగు శేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షుడుచిలుములఅజయ్ రెడ్డిమర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నకిలీ విత్తనాల విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

- 10 లక్షల విలువైన నకిలీ విత్తనాలను పట్టుకున్నా జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు
- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 నగర నిజం : నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు.వికారాబాద్ జిల్లా ఎస్పీ నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం నాడు జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై ఎం.ప్రశాంత్ వర్ధన్,టాస్క్ ఫోర్స్ టీమ్, పెద్దేముల్ పోలీస్ అధికారులు మరియు పెద్దేముల్ వ్యవసాయాధికారి పి.పవన్ ప్రీతం లు పెద్దేముల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక వ్యక్తి నాలుగు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా కనిపించగా అతనితో పాటుగా ఉన్న సంచులను పరిశీలించగ వాటిలో ఎలాంటి లేబుల్స్ కాని, లాట్ నెంబర్ గాని, బ్యాచ్ నెంబర్స్ గాని , తయారుచేసిన తేది గాని,గడువు తేది గాని ఎలాంటి సమాచారం లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయి.మరియు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పత్తి విత్తనాలు ఉన్నాయి. ఇట్టి విత్తనాలను వ్యవసాయాధికారి పరిశీలించి నకిలీ పత్తి విత్తనాలు అని తెలిపినారు. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు ఉప్పలపాటి వసంత్ రావు కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అయితే అతను గత 15 సంరత్సరాల నుండి గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక లో నివాసం ఉంటున్నాడు అని తెలిపినాడు. ఇట్టి సంచులలోని నకిలీ విత్తనాలను గుర్మిట్కల్ నుండి తీసుకొని వచ్చి రైతులకు అమ్మడానికి పెద్దేముల్ వచ్చానని తెలపడం జరిగింది. పంటల కాలం లో అంటే జూన్ నెలలో ఈ నకిలీ పత్తి విత్తనాలు తెచ్చే అమ్మితే పోలీస్, వ్యవసాయ అధికారుల నిఘా ఎక్కువగా ఉంటుంది అని,అందుకే ప్రభుత్వ అధికారులకు అనుమానం రాకుండా ఎక్కువ లాభాల గురించి ముందుగానే ఇట్టి నకిలీ పత్తి విత్తనాలను తీసుకొని వచ్చి అమాయక రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతు మోసపూరితంగా లాభాలు ఆర్జిస్తాము తెలియజేయడం జరిగింది. మొత్తం 4 నాలుగు సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన , 150 కేజిల నకిలీ పత్తి విత్తనాలు పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు పెద్దేముల్ పోలీస్ అధికారులు నిందితుని ప్రస్తుత నివాసం అయిన గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం వెళ్ళి సోదాలు నిర్వహించగా అక్కడ సుమారు 7,20,000 లక్షల రూపాయల విలువ కల్గిన 4 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అతని దగ్గర ఎలాంటి ప్రభుత్వ పత్రాలు కూడా లేవు. ఇట్టి వ్యక్తి పైన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుంది. నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తుండగా ఇతనిపైన గతంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని , రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని, ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు గాని డైల్ 100 కు గాని సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

**సీజ్ చేసిన పత్తి విత్తనాల వివరాలు**

1) నాలుగు ప్లాస్టిక్ సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన 150 కేజిల నకిలీ విత్తనాలు.

2) నిందితుని నివాసం లో సుమారు 7,20,000 రూపాయల విలువ కల్గిన 400 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు.

మొత్తం 9,90,000/- రూపాయల విలువ కల్గిన 550 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.ముందస్తు సమాచారం తో నకిలీ విత్తనాలను పట్టుకున్నా కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ నగేష్,పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి,టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అభినందించారు.

# -ఔటర్‌పై వేషాలు వేస్తే తాటతీస్తాం - శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరిక

- ఔటర్ ఆకతాయిల ఆట కట్టించిన శంషాబాద్ పోలీసులు
- నిందితులు అబ్దుల్లా అన్సారి, జహీర్ సిద్ధిఖీ తో సహా ఐదుగురు అరెస్ట్
- ఔటర్ పై స్టంట్లు చేసిన బీఎండబ్ల్యూ, ఫార్చునర్ కార్లు సీజ్








రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):కల్లు తాగిన కోతుల్లా రంకెలేస్తూ ఔటర్ రింగ్ రోడ్డుపై కార్లతో డేంజరస్ స్టంట్లు చేసిన నిందితుల ఆట కట్టించారు శంషాబాద్ పోలీసులు. రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ కు చెందిన అబ్దుల్లా అన్సారి, మలక్ పేట్ కు చెందిన జహీర్ సిద్ధిఖీ తో పాటు మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి బీఎండబ్ల్యూ, ఫార్చునర్ కార్లను సీజ్ చేసినట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు ప్రకటించారు. మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డుపై పిచ్చి వేషాలు వేసే ఆకతాయిల తాటతీస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం నాడు శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు ఏసీపీ శ్రీనివాసరావు. ఏసీపీ కథనం ప్రకారం.... రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్లా అన్సారి (25), హైదరాబాద్ లోని మలక్ పేట ప్రాంతానికి చెందిన జోహేర్ సిద్ధిఖీ (25) ఇద్దరు స్నేహితులు. ఈ మేరకు నిందితులు ఇద్దరు మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఈనెల 8వ తేదీన అర్ధరాత్రి 3 గంటల ప్రాంతంలో బీఎండబ్ల్యూ, ఫార్చునర్ కార్లలో ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా శంషాబాద్ రూటులో బయలుదేరారు. అయితే శంషాబాద్ దాటాక కొద్ది దూరం వెళ్లగానే పెద్ద గోల్కొండ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డు పై రెచ్చిపోయారు.120 కిలోమీటర్ల వాయువేగంతో వాహనాలు తీసుకొచ్చే ఎక్స్ ప్రెస్ హైవే (ఔటర్ రింగ్ రోడ్డు) పై వీరు ప్రమాదకర స్టంట్ల తో రెచ్చిపోయారు. నడిరోడ్డులో కార్లతో సర్కిల్స్ గీస్తూ డేంజరస్ స్టంట్లు చేస్తూ ప్రయాణికులను హడలెత్తించారు. అయితే యువకుల హంగామాను గుర్తించిన ఔటర్ రింగ్ రోడ్డు పెట్రోలింగ్ సిబ్బంది మరుసటి రోజున శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువకులు చేసిన డేంజరస్ విన్యాసాలు ఔటర్ రింగ్ రోడ్డు మీద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రికార్డ్ అయ్యాయి. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. దీంతో ఈ కేసును పోలీసులు ఛాలెంజ్ గా తీసుకున్నారు. అర్ధరాత్రి వేళ ఈ ఘటన జరగడంతో కార్లను గుర్తించడం పోలీసులకు కష్టతరమైంది. ఈ నేపథ్యంలో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు.... వివిధ కోణాల్లో లోతుగా దర్యాప్తు చేపట్టి ఎట్టకేలకు నిందితుల ఆట కట్టించారు. ఈ మేరకు కార్లతో స్టంట్లు నిర్వహించిన ప్రధాన నిందితులను అరెస్టు చేసినట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు ప్రకటించారు. పట్టుబడ్డ నిందితులు ఇద్దరు విద్యార్థులని ఆయన వెల్లడించారు. ఈ మేరకు స్టంట్ల కోసం ఉపయోగించిన బీఎండబ్ల్యూ కారుతో పాటు ఫార్చునర్ కారును సీజ్ చేసినట్లు ఏసీపీ శ్రీనివాసరావు వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అదేవిధంగా డేంజరస్ విన్యాసాలతో ఔటర్ పై ప్రయాణికులను హడలెత్తించిన నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేసును ఛాలెంజ్ గా తీసుకొని నిందితుల ఆట కట్టించిన శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రావు, హెడ్ కానిస్టేబుళ్ళు కే శంకర్, పి విజయ్ కుమార్ తో పాటు కానిస్టేబుళ్ళు ప్రేమ్ కుమార్ రెడ్డి, కే రాజు ను ఏసీపీ శ్రీనివాసరావు అభినందించారు. ఈ మీడియా సమావేశంలో సీఐ నరేందర్ రెడ్డి, ఎస్సైలు భాస్కరరావు, నరసింహారావు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

18 మంగళవారం,ఫిబ్రవరి,2025

# తెలంగాణ రాజకీయాల్లో సబ్జెక్ట్ కంటే సొల్లు రాజకీయాలు ఎక్కువయ్యాయి

- సోనియా, రాహుల్ గాంధీ కుటుంబం కులాలు, మతాలు, పేర్లు మార్చుకుంటూ వస్తున్నారు
- హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్ ఫిబ్రవరి 17 (నగరనిజం) సీఎం రేవంత్ రెడ్డి పుణ్యమా అంటూ తెలంగాణ రాజకీయాల్లో సబ్జెక్ట్ కంటే సొల్లు రాజకీయాలు ఎక్కువయ్యాయని, మేనిఫెస్టో హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైడ్రా, హెచ్ఎండీఏ, ట్రిపుల్ ఆర్, కుల గణన, రాజకీయ గణన వంటి అంశాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. నరేంద్ర మోదీ గారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. .కుల అహంకారంతో రేవంత్ రెడ్డి, మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఇది తీవ్రంగా ఖండించదగిన విషయం.మోదీకి రేవంత్ రెడ్డి అడ్డొచ్చినా, రేవంత్ రెడ్డికి మోదీ అడ్డొచ్చినా, నష్టపోయేది రేవంత్ రెడ్డియే.సీఎం హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.మోదీ ఎప్పుడూ తాను బీసీ అని చెప్పలేదు. ఆయన "మోదీ కా పరివార్" అని, దేశమంతా తన కుటుంబమేనని చెబుతారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని ప్రధానమంత్రిగా చేసిన ఘనత బీజేపీదేనన్నారు..ప్రధాని మోదీ కులాన్ని ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి చులకనగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ నాయకుల తీరుతో భవిష్యత్తులో మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ కులాలను ప్రస్తావించే దుర్భాగ్యమైన పరిస్థితి భారతదేశానికి రాకూడదు.రాజకీయ విమర్శలు వేరు, వ్యక్తిగతంగా అవహేళన చేయడం వేరు. మోదీ గురించి అవహేళనగా మాట్లాడిన వారు చివరకు ఏమయ్యారో తెలుసుకోవాలన్నారు..ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మోదీ చదువు, డిగ్రీ గురించి అవహేళనగా మాట్లాడారు. చివరికి తీహార్ జైలుకు వెళ్లారు.ఢిల్లీ ప్రజలు, ఓటర్లు కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవిని ఊడ్చేశారు. ఈ విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి.కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా మోదీ గారి గురించి, పేదరికం గురించి అవహేళన చేశారు. ఇప్పుడు ఆయన అరణ్యమాణ్యాలు తిరుగుతున్నారు.మోదీ కులం "తెలి". తెలంగాణలో గాండ్ల కులంగా పేర్కొంటారు. బీసీ రిజర్వేషన్లు అమలైనప్పుడు గాండ్ల కులం బీసీ జాబితాలోనే ఉంది. అది మోదీ రాజకీయాల్లోకి రాకముందు నుంచే ఉంది.మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యాక .. మోదీజీ బీసీ కులంగా కన్వర్ట్ అయ్యారంటూ విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. .తెలంగాణలో గాండ్ల కులం బీసీ జాబితాలో ఉంది. ఇది మోదీ రాజకీయాల్లోకి రాకముందే ఉన్న విషయం.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి అవాస్తవాలు పలకడం మానుకోవాలి.తెలంగాణ రాష్ట్రంలోని కరీంగనర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ చాలామంది రెడ్డి కులస్తులు.. రెడ్డి గాండ్ల అని పేరు పెట్టుకుని బీసీ సర్టిఫికెట్లు పొందుతున్నరు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి.నరేంద్ర మోదీ గారు ఒక విశ్వగురువుగా, యుగపురుషుడుగా ఉన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించడం తగదు.మోతీలాల్ ఓరా పూర్వీకులు ముస్లింలు. వారు హిందూ మతాన్ని స్వీకరించారు.ఇందిరా గాంధీ గారి భర్త అసలు పేరు ఫిరోజ్ ఖాన్. ఆయన పిల్లలు రాజీవ్ గాంధీ.రాజీవ్ గాంధీ తన పేరును రాజీవ్ ఖాన్ అని పెట్టుకోవాలి.రాహుల్ గాంధీ అసలు పేరు రాహుల్ ఖాన్, కానీ గాంధీ అనే పేరు ఉపయోగిస్తున్నారు.నెహ్రూ కుటుంబానికి, రాహుల్ గాంధీ గారికి... గాంధీ అనే పేరు ఎలా వచ్చింది..?రాహుల్ గాంధీ ఇల్లీగల్ గా కన్వర్టెడ్ గాంధీ.రామాయణంలో మారీచుడు అనే రాక్షసుడు రూపాలు మార్చి మారలేని రూపంలోకి మారాడు. ఈరోజు సోనియా, రాహుల్ గాంధీ కుటుంబం కులాలు, మతాలు, పేర్లు మార్చుకుంటూ వస్తున్నారు. రానురాను భారతదేశాన్ని హిందూ మైనారిటీ రాష్ట్రంగా మార్చడానికి కంకణం కట్టుకున్నారు.సోనియా గాంధీ కుటుంబం మతాలు, కులాలు, పేర్లు మారుస్తూ వస్తోంది. వారి అసలు లక్ష్యం భారత్‌ను హిందూ మైనారిటీ దేశంగా మార్చడం.సోనియా, రాహుల్ గాంధీ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు

# (యూనియన్లకు అతీతంగా) ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి

- అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్





కూకట్ పల్లి:- ఫిబ్రవరి 17, (నగర నిజం ప్రతినిధి) :(యూనియన్లకు అతీతంగా) ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (యూనియన్లకు అతీతంగా) అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహాదారులు మధుసూదనాచారి, కళ్యాణ్ చక్రవర్తి,అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి, కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, నియమితులయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, ,వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్, వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ......రాష్ట్రం విడిపోతే

- బి సి లు- ఓ సి లు అవుతారా ?
- నీ జన్మదినం తెలంగాణ రాష్టాని కి దుర్దీనము! ఆళ్ళరామకృష్ణ ..



హైద్రాబాద్ ఫిబ్రవరి 17 (నగరనిజం న్యూస్) 10 సంవత్సరాల క్రితం తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎటువంటి సర్వే గాని ఎటువంటి సమాచారం గానీ సేకరించకుండా కేవలం ఒక కలం పోటుతో తెలంగాణలో 26 బీసీ కులాలను బీసీ లిస్టు నుంచి తొలగించి లక్షలాదిమందిని రోడ్డుపాలు చేసిన విషయం అందరికీ తెలిసినదే .అందుకే మా 26 బీసీ కులాల వాళ్ళము కెసిఆర్ జన్మదినాన్ని ఒక దుర్దినంగా భావిస్తూ ఈనాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద తీవ్ర నిరసన వ్యక్తం చేయడం జరిగినది. కెసిఆర్ ప్రభుత్వ కాలంలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని మరియు అవినీతి పెచ్చు పెరిగి మరియు రాష్ట్రం అప్పులతో పది సంవత్సరాలు వెనకబడిపోయిందని, ఆయన చేసిన అప్పులు తెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారాయని,2014 నాటికి కేవలం 65 వేల కోట్లు అప్పు మాత్రమే ఉన్న తెలంగాణ ఈనాడు 750 లక్షల కోట్లు అప్పుతో కుదేలయ్యింది.అప్పుచేసి పప్పుకూడు స్పందనంగా రాష్ట్రంలో అనవసర కార్యక్రమాలు, అలాగే కాలేశ్వరం అనే వ్యర్థ ప్రాజెక్టు మరియు విద్యుత్ సంస్థకి లక్ష కోట్ల అప్పు మిగిల్చి ఈనాటి పాలకులకి దిక్కు తోచని రీతిలో తెలంగాణని వదిలి వెళ్ళిపోయినాడు అని వక్తలు ఆళ్ళ రామకృష్ణ మరియు 26 బీసీ కులాల నాయకులు కేసీఆర్ని దుయ్యబెట్టారుతొలగించబడిన 26 కులాలను కులగనన అనంతరం బీసీ లిస్టులో చేరుస్తామని సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం వెంటనే 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ లిస్టులో చేర్చాలని నాయకులు ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అర్థించారు.

# జమ్మాపూర్‌లో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేసుకలు





కొల్లాపూర్ ఫిబ్రవరి 17 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామంలో మాజీముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పాఠశాలలో జిల్లా నాయకులు జ్యోతినందన్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి , మాజీ సర్పంచ్ చెన్నమ్మ నాగరాజు, పుట్టగోపాల్, చిన్న బాబు, గుజ్జ సూరయ్య, భాస్కర్, బొంబాయి రాములు, ప్రవీణ్, శేఖర్, పుట్టగోపాల్ , చిన్నరెడ్డి, కురుమూర్తి, నాగరాజు, ట్రాక్టర్ బిచ్చయ్య, ఈశ్వర్, శ్రీధర్ ,శివ, బోయిని రాముడు, చెట్టుకాడి గలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వనస్థలిపురం శాఖలో ఘనంగా పాదపూజ (ఫ్యామిలీ బ్లూమ్) మహోత్సవం





వనస్థలిపురం,ఫిబ్రవరి 17,(నగరనిజం) : వనస్థలిపురం శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం నాడు భారతీయ సంస్కృతిని , సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా పాదపూజ ఉత్సవాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిల్సుఖ్నగర్ జోన్ ఏ.జీ.ఎం . టి సతీష్ , ఆర్. ఐ వెంకట్ రెడ్డి , అకాడమిక్ కోఆర్డినేటర్ జితేందర్ , అకాడమిక్ కోఆర్డినేటర్ కామేశ్వరి విచ్చేశారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ.జీ.ఎం .టి. సతీష్ శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల్లోని నైతిక విలువలను, వినయ విధేయతలను పెంపొందించే విధంగా సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసిందని, బాల్యంలోనే విద్యార్థులు ఆ గుణాలు పెంపొందించుకోవాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు .తల్లిదండ్రులకు అభినందనలు ,విద్యార్థులకు దీవెనలు అందించారు. ప్రధాన అధ్యక్షులైన పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పూర్వ తరం విద్యార్థుల నుండి అలవర్చుకోవలసిన మంచి గుణాలను గురించి వివరించారు. తల్లిదండ్రులు గురువుల యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల ,గురువుల పట్ల ప్రవర్తించవలసిన తీరును తెలిపారు .గురువులు, తల్లిదండ్రుల విలువలను గుర్తించని చదువుల వల్ల ప్రయోజనం లేదని, సంస్కారం తోడైనప్పుడే ఆ చదువుకి సార్థకత లభిస్తుందని, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పసిడి కలశాలతో పాదాలు కడిగి వారి దీవెనలు అందుకున్నారు. తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొంగి పోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ కన్నుల విందుగా ఆనంద హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ , డీన్ మహేష్ , సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ ,ఏ. ఓ.మల్లేష్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

- భారీగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





మహేశ్వరం ఫిబ్రవరి 17 (నగరనిజం) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మహేశ్వరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, తో కలిసి ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులతో కలిసి వారు కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం మహేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల చంద్రయ్య నియోజకవర్గం ఉపాధ్యక్షులు హనుమగల చంద్రయ్య, స్వర్ణ గంటి ఆనందం, మునగపాటి నవీన్, స్వర్ణ గంటి సంజీవ, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్, దేవుల నాయక్, కాడెమోని ప్రభాకర్, బుసగల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ అఫ్ తెలంగాణ కెసిఆర్









నారాయణపేట,ఫిబ్రవరి 17, ( నగర నిజం ):తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త, తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి 71వ జన్మదిన శుభాకాంక్షలు సదర్భాగ నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలంలోని పస్పుల గ్రామంలో కేక్ కటుచేయడం టిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్ రావు, సాయి,శేఖర్ మాజి సర్పంచ్ ఆశప్ప పాల్గోనాడం తదితరులు జరిగింది.

# మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు




(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 17.మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి 71 వ జన్మదిన వేడుకలు మెదక్ బిఅర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. 71 వ జన్మదిన పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కేసీఆర్ మాట్లాడుతూ కెసిఆర్ గారు ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు... అధికారం కోల్పోయిన కేసీఆర్ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయతమవుతున్నారని పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు.. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి కృష్ణారెడ్డి,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్,విశ్వం,పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం చంద్రకళ, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు చింతల. నర్సింలు, మోచి. కిషన్,సాదిక్, సాయిలు, శ్రీకాంత్, కండెల. సాయిలు, నగేష్, కిషన్, గట్టేష్, పాపయ్య, కిషన్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ , ఫాజిల్,ఇస్మాయిల్,సాప. సాయిలు, మేకల సాయిలు, సాప.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్,శ్రీనివాస్, యాదగిరి, నారాయణ,సురేష్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్, అమీర్ చాంద్ పాషా ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# గురుబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ సతీష్ నాయర్‌కు ఘన నివాళులు

- పాలమాకుల శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి వద్ద ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు అయ్యప్ప భక్తులు



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 17 నగర నిజం అయ్యప్ప స్వామి మాలధారణతో ఆధ్యాత్మిక విస్తరణకు గురుబ్రహ్మ శ్రీ సతీష్ నాయర్ కృషి చేశారని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల చేసే గిరీష్న్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. కొత్తూరు మండలానికి చెందిన నేతలు, భక్తులు పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు. ఇందుకోసం గురుస్వామి శిష్యబృందం ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించింది. గురు స్వామి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, అయ్యప్ప భక్తులు లక్ష్మయ్య యాదవ్, హరి జీవన్, బంటారం సుదర్శన్ గౌడ్, వీరం దేవేందర్, నవపేట్ శేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, నాట్కో శ్రీను, కోసిగి యాదయ్య, భాస్కర్ గౌడ్, బండి సాయి, లక్ష్మణ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 17 నగరనిజం షాద్ నగర్ పట్టణంలో ఎస్సై రమేష్ గౌడ్ కూతురు ఏవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి , మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేపల్లె కుమారస్వామి గౌడ్,మాజీ వార్డు నెంబర్ ఎం యాదగిరి గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, మరియు ఎం సుధాకర్ గౌడ్, ఎం నరేందర్ గౌడ్, బి సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కంపు వాసనతో భరించలేకపోతున్నాం ?

- సుందరయ్య కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి
- పైప్ లైన్ ను తొర్రూరు చెరువు వరకు పొడిగించాలి
- తుర్కయంజాల్ సీఐటీయూ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్
- తుర్కయంజాల్ డీఈకి సీపీఐ(ఎం) నేతల వినతి





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 ( నగరనిజం ) : లక్ష్మీనగర్,సుందరయ్య కాలనీలో నెలకొన్న డ్రైనేజీ కంపు వాసనతో భరించలేకపోతున్నామని తుర్కయంజాల్ మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శి డి.కిషన్ మండిపడ్డారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్, సుందరయ్య కాలనీల దగ్గర వదిలేసిన డ్రైనేజ్ పైప్ లైన్ ను తొర్రూర్ రోడ్డు వరకు వేయాలని సోమవారం మున్సిపల్ డిఈకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్మగూడ, మస్కత్ డైరీ, ప్రగతినగర్, రంజిత్ కాలనీ, టీచర్స్ కాలనీ, సాయిప్రియ కాలనీ, వెంకటేశ్వర కాలనీ చుట్టుపక్కల ఉన్న ఇంకా అనేక కాలనీల, డ్రైనేజ్ వాటర్ ను తీసుకొచ్చి వీకర్ సెక్షన్ కాలనీలైన లక్ష్మీనగర్ సుందరయ్య నగర్ కాలనీ దగ్గర డ్రైనేజీని వదిలివేయడం జరిగిందన్నారు. దీంతో దోమలు, పందులు, డ్రైనేజ్ కంపు వాసనతో కాలనీ వాసులు అనేక మంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుందరయ్య కాలనీకి అనుకొని ఉన్న హెచ్ఎండిఏ ఫారెస్ట్ ఉండడం వల్ల ఆ వాటర్ ను అక్కడ వదిలేయడం జరుగుతుందన్నారు. ఈ యొక్క పైప్ లైన్ సైజు పెంచి తొర్రూర్ చెరువు వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. సుందరయ్య కాలనీ, ఆపిల్ అవెన్యూ కాలనీ, శ్రీరంగాపురం, శ్రీ శ్రీనివాస కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల ఈ యొక్క డ్రైనేజీ వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యొక్క పైప్ లైన్ ను పొడిగించాలని కోరారు. పొడిగించని ఎడల కాలనీల ప్రజలను సమీకరించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కాలనీల వాసులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, సుందరయ్య నగర్, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు పోడేండ్ల శ్రీనివాసులు, రాజు, కృష్ణ, మెతుకుల నరసింహ, సాయి, సత్యం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ



నారాయణపేట,ఫిబ్రవరి 17, (నగరనిజం): తెలంగాణ రాష్ట్ర ప్రదాత.. బంగారు తెలంగాణ నిర్మాత.. జనహృదయ నేత..నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశల్ని, ఆశయాలను నెరవేరుస్తూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,అభివృద్ధిలో దేశానికే దిక్సూచిగా మన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన స్ఫూర్తి ప్రదాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీయుత గౌరవనీయులైన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు" గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఇబ్రహీంపట్నం గ్రామంలో టిఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి. ఉదయం ప్రాథమిక పాఠశాల లో అంగన్ వాడి స్కూల్ లో మరియు గ్రామంలో పండ్లు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ అధ్యక్షుడు దుల్ల వేంకటేష్ మాజీ సర్పంచ్ సుజాత రవి కుమార్, రఘుపతి, గొల్ల శివయ్య, దాసరి రంగన్న,పురుషోత్తం, శ్రీను ఆంజనేయులు. కోయిల్ కొండా రఘు పాల్గొన్నారు.

# గొప్ప పోరాట యోధుడు మాజీ సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్
- పట్నంలో ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీని స్థాపించిన మాజీ సీఎం కేసిఆర్ గొప్ప పోరాట యోధుడని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ అధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి ఫౌండేషన్ అంధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి, నిత్యావసరాల సరకులు అందజేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ... అభివృద్ధి ప్రధాత కేసిఆర్ అని కొనియాడారు. కేసిఆర్ నిండూ నూరేళ్ళు ఆయుష్,ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కేసిఆర్ పేదల ఆపద్భాంధవుడని అన్నారు. స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు కేసిఆర్ అని అన్నారు. తిరుగులేని నాయకుడు కేసిఆర్ అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 లో ఉద్యమానికి శ్రీకారం చుట్టి ప్రజల సంక్షేమం కోసం పరితపించే కేసిఆర్ కలకాలం నిండూ నూరేళ్ళ పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేసిఆర్ నాయకత్వాన్ని మరింతగా బలపరచాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జేర్కోని రాజు, మాజీ ఎంపీటీసీ భరత్ రెడ్డి, బన్నీ, సొప్పరి కరుణాకర్, ముకేష్, జెలెందర్, యుగెంధర్, తదితరులు పాల్గొన్నారు.


# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిందే..

- మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలి
- మంత్రి పదవి కేటాయిస్తే... జిల్లా మరింత అభివృద్ధి చెందుతుంది
- మంత్రి వర్గంలోకి తీసుకోని జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాల్సిందేనని తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, తాజా మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మల్ రెడ్డి మంత్రి పదవికి అన్ని విధాలా అర్హుడని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా వెనక పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో అత్యధిక మెజారిటీతో ప్రజలు మల్ రెడ్డి రంగారెడ్డిని గెలిపించారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా నుండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించాలని వారు అధిష్ఠానాన్ని కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అత్యధిక మెజారిటీతో మల్ రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రి పదవి కేటాహిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని వారు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా మంత్రివర్గంలో చోటు దక్కితుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా అధికారం లేకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారని తెలిపారు. మల్ రెడ్డికి మంత్రి పదవి కేటాయిస్తే స్థానిక సంస్థల్లో మంచి పట్టు కూడా ఉంటుందన్నారు. తప్పకుండా మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సరితమ్మ, తిరుపతయ్య నూతన గృహప్రవేశంలో పాల్గొన్న నగర నిజం స్టాఫ్ రిపోర్టర్ ఎర్రమను బాలరాజు మాదిగ




గద్వాల జిల్లా / నగర నిజం: గద్వాల పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా నిర్మించిన ఇంటిలో సోమవారం నాడు గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్వానం మేరకు నగర నిజం ప్రింట్ మీడియా ఉమ్మడి పాలమూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రమను బాలరాజు మాదిగ హాజరై, గృహ యజమానులు సరితమ్మ, తిరుపతయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో భాగంగా బాలరాజు మాదిగ నూతన ఇంటికి ప్రత్యేకంగా ఫోటో ఫ్రేమ్ గిఫ్ట్‌గా అందజేసి, సంతోషాన్ని పంచుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆది శ్రీనివాసులు మాదిగ, వీపనగండ్ల మండల తూముకుంట గ్రామానికి చెందిన చిన్నపాగ స్వామి మాదిగ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముదిగొండ రమేష్



మేడిపల్లి,ఫిబ్రవరి17(నగరనిజం): మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డిజన్మదినాన్ని పురస్కరించుకొని, పీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్,ఉపాధ్యక్షులు యాసారం నగేష్, మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు.

## భారతదేశంలో కొత్త ఆర్ఎస్ క్యూవి 8 పెర్ఫార్మెన్స్ ప్రవేశపెట్టిన ఆడి

- ఆడి శ్రేణిలో అత్యంత శక్తివంతమైన ఎస్‌యూవీ- అసాధారణమైన పనితీరును రోజువారీ వినియోగంతో విలాసంలో మిళితం చేస్తుంది
- 640 హెచ్‌పి, 850 ఎన్ఎం టార్క్‌ను అందించే 4.0 ఎల్ వి8 టీఎఫ్ఎస్ఐ ఇంజిన్ ద్వారా శక్తిని పొందుతుంది
- 305 కిమీ/గం గరిష్ట వేగంతో కేవలం 3.6 సెకన్లలో 0-100 కిమీ/గం వేగానికి చేరుకుంటుంది
- స్పోర్ట్ డిఫరెన్షియల్‌తో క్వాట్రో ఆల్‌వీల్ డ్రైవ్

### కొత్త ఆడి ఆర్ఎస్ క్యూవి 8 ఎక్స్‌టీరియర్

- ఆడి లేజర్ లైట్‌తో కూడిన హెచ్‌డీ మ్యాట్రిక్స్ ఎల్ఈడి హెడ్లైట్లు
- దూకుడు డిజైన్ ఎలిమెంట్స్‌తో కూడిన ఆర్ఎస్-నిర్దిష్ట స్టైలింగ్
- ఆర్ఎస్ రూఫ్ ఎడ్జ్ స్పాయిలర్, ఆర్ఎస్-స్పోర్ట్ ఎగ్జాస్ట్ సిస్టమ్
- ఆధునిక బ్రాండ్ గుర్తింపు కోసం ముందు, వెనుక భాగంలో కొత్త 2-డైమెన్షనల్ రింగ్స్

### కొత్త ఆడి ఆర్ఎస్ క్యూవి 8 ఇంటీరియర్

- ఆర్ఎస్-నిర్దిష్ట డిస్ప్లేలు కలిగిన ఆడి వర్చువల్ కాక్‌పిట్ ప్లస్
- ఫ్రంట్ స్పోర్ట్ సీట్లు ప్లస్
- అల్యూమినియం రేస్, ఆంత్రాసైట్‌లో ఇన్‌లేలు
- బ్యాంగ్ ఓలుఫ్సెన్ 3డి ప్రీమియం సౌండ్ సిస్టమ్
- ఎంఎంఐ టచ్ రెస్పాన్స్‌తో ఎంఎంఐ నావిగేషన్ ప్లస్
- ఎయిర్ అయానైజర్, ఫ్రాగ్రెన్స్ ఫంక్షన్‌తో 4-జోన్ క్లైమేట్ కంట్రోల్
- ఎంచుకోవడానికి ఎనిమిది ప్రామాణిక రంగు ఎంపికలు: మైథోస్ బ్లాక్, గ్లేసియర్ వైట్, డేటోనా గ్రే, అస్కారి బ్లూ, చిల్లీ రెడ్, సఖీర్ గోల్డ్, శాటిలైట్ సిల్వర్, వైటోమో బ్లూ నైన్ ఆడి ప్రత్యేక రంగులు
- ఇంటీరియర్ ఎంపిక: విలక్షణమైన హనీ కాంబ్ స్టిచింగ్ కలిగిన పెర్ఫొరేటెడ్ వాల్కోనా లెదర్ ప్యాకేజీ



ముంబై, ఫిబ్రవరి 17, (నగరనిజం) : జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి, ఈరోజు తన హై-పెర్ఫార్మెన్స్ లగ్జరీ ఆర్ఎస్ ఎస్‌యూవీ, ఆడి ఆర్ఎస్ క్యూవి 8 పెర్ఫార్మెన్స్‌ను భారత్‌లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఆడి ఆర్ఎస్ క్యూవి 8 పెర్ఫార్మెన్స్ పవర్, అధునాతన విలాసం పరిపూర్ణ సమ్మేళనాన్ని సూచిస్తుంది. దీని అసాధారణ సామర్థ్యాలు, అద్భుతమైన డిజైన్‌తో పెర్ఫార్మెన్స్ ఎస్‌యూవీ విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది.కొత్త ఆడి ఆర్ఎస్ క్యూవి 8 పెర్ఫార్మెన్స్ భారత్‌లో రూ. 2,49,00,000 ఎక్స్-షోరూమ్ ప్రారంభధరకు అందుబాటులో ఉంది. ఈ కారు 10 సంవత్సరాల కంప్లిమెంటరీ రోడ్సైడ్ అసిస్టెన్స్ యాజమాన్య ప్రయోజనంతో వస్తుంది. ఆకర్షణీయమైన సమగ్ర నిర్వహణ, సేవా ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి.ఆడి ఇండియా అధిపతి శ్రీ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, "ఆడి ఆర్ఎస్ క్యూవి 8 పెర్ఫార్మెన్స్ ఆవిష్కారం భారత్‌కు అత్యుత్తమ ఆడి పెర్ఫార్మెన్స్ కార్లను తీసుకురావాలనే మా నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. శక్తి, అధునాతనత, రోజువారీ వినియోగం అద్భుత కలయికతో, కొత్త ఆడి ఆర్ఎస్ క్యూవి 8 పెర్ఫార్మెన్స్ లగ్జరీపై రాజీపడకుండా అత్యుత్తమ పనితీరును కోరుకునే కస్టమర్ల కోసం రూపొందించబడింది. భారతదేశంలో మా ఆడి ఆర్ఎస్ మోడళ్లకు లభించిన అపూర్వ స్పందన మా పెర్ఫార్మెన్స్ కార్ల పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి మమ్మల్ని ప్రోత్సహించింది, ముఖ్యంగా మా ఆడి ఆర్ఎస్ క్యూవి 8 కస్టమర్లలో దాదాపు సగం మంది యువ కస్టమర్ల కోసం" అని అన్నారు.

## న్యూఢిల్లీలో ప్రపంచ స్థిరమైన అభివృద్ధి సదస్సు (డబ్ల్యూఎస్‌డిఎస్) 2025




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17, (నగరనిజం) : ప్రపంచ స్థాయిలో సుస్థిర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మరియు వాతావరణ చర్యను వేగవంతం చేయడానికి ప్రపంచ నేతలు, పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తలు, యువ నాయకులు కలసికట్టుగా పనిచేసే వేదికగా ప్రపంచ స్థిరమైన అభివృద్ధి సదస్సు (డబ్ల్యూఎస్‌డిఎస్) 2025 ఈ సంవత్సరం మార్చి 5 నుండి 7 వరకు న్యూఢిల్లీలో జరుగనుంది.

గ్లోబల్ సౌత్‌కు నాయకత్వ బాధ్యతపారిస్ ఒప్పందం దశాబ్దం పూర్తయిన నేపథ్యంలో, ఈ సదస్సు గ్లోబల్ సౌత్ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి, భాగస్వామ్యాల శక్తిని ఉపయోగించి వాతావరణ చర్యను ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడనుంది. 'ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్' (టెరి) ఈ సదస్సును ప్రతిఏటా నిర్వహిస్తోంది.

**• ప్రధాన థీమ్ ప్రాముఖ్యత**

'సుస్థిర అభివృద్ధి, వాతావరణ పరిష్కారాలను వేగవంతం చేయడానికి భాగస్వామ్యాలు' అనే థీమ్‌తో డబ్ల్యూఎస్‌డిఎస్ 2025 జరుగనుంది. ఉద్గారాల తగ్గింపు, స్థితిస్థాపకత, ఆర్థిక స్థిరత్వం, ఇంధన మార్పులు, ప్రకృతి పరిరక్షణ వంటి ప్రధాన అంశాలపై దృష్టి కేంద్రీకరించనుంది.

**• ప్రధాన సమావేశాలు సెషన్లు**

ఈ సమ్మిట్‌లో ముఖ్యంగా ఏడు ప్రధాన సెషన్లు, 24కు పైగా అంశాలను కవచే ట్రాక్‌లు ఉంటాయి. ముఖ్యంగా, కాప్30 కోసం చర్చలు, ఎన్డీసీ 3.0లో సహకారాల పెంపు, ఎస్‌డిజిలను వేగవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రాముఖ్యత ఇవ్వనున్నారు.

**• భారత ప్రభుత్వ భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ పాల్గొని ప్రారంభోపన్యాసం చేయనున్నారు. అదనంగా, ప్రపంచ స్థాయి నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**• ముఖ్యమైన వక్తలు**

ప్రొఫెసర్ జిమ్ స్కీయా (ఐపీసీసీ చైర్) శ్రీ మార్టిన్ రైజర్ (ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ఉపాధ్యక్షుడు) ప్రొఫెసర్ జెఫ్రీ సాచ్స్ (ఐరాస స్థిరమైన అభివృద్ధి పరిష్కార నెట్‌వర్క్ అధ్యక్షుడు) శ్రీ షోంబి షార్ప్ (ఐరాస రెసిడెంట్ సమన్వయకర్త – భారత్)

డాక్టర్ సౌమ్య స్వామినాథన్ (ఎమ్ఎస్ స్వామినాథన్ ఫౌండేషన్ చైర్‌పర్సన్) దియా మీర్జా (ఐరాస పర్యావరణ కార్యక్రమ గుడ్‌విల్ రాయబారి)

**• ఎస్‌డిఎల్ఎ అవార్డుల ప్రదానం**

సుస్థిర అభివృద్ధికి కృషి చేసిన ప్రపంచ నాయకులను గౌరవిస్తూ 'సుస్థిర అభివృద్ధి నాయకత్వ అవార్డు' (ఎస్‌డిఎల్ఎ) సమ్మిట్‌లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.

**• యాక్ట్4ఎర్త్ ప్రకటన**

సదస్సులో చర్చించిన అంశాలను మౌలికంగా తీసుకుని సంవత్సరం పొడవునా వాటాదారుల నిమగ్నతను ప్రోత్సహించేలా యాక్ట్4ఎర్త్ ప్రకటన రూపొందించనున్నారు.

**• సమావేశం యొక్క ప్రాముఖ్యత**

2001లో ఢిల్లీ స్థిరమైన అభివృద్ధి సదస్సుగా ప్రారంభమైన ఈ సదస్సు, గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ స్థిరమైన అభివృద్ధి చర్చలకు కీలక వేదికగా మారింది. ఈ సంవత్సరం, భాగస్వామ్యాలకు ఉత్ప్రేరకంగా మారి, ప్రపంచ స్థాయి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేసే విధంగా దోహదపడనుంది.

## డోలోత్సవం తో కోరిన కోరికలు తీరుతాయి - త్రిదండి చిన్న జీయర్ స్వామి-

- శంషాబాద్ ముచ్చింతల్ సమతా మూర్తి కేంద్రంలో 8వ రోజుకు చేరుకున్న సమతా కుంభ్ తృతీయ బ్రహ్మోత్సవాలు
- ఘనంగా గరుడ సేవలు
- భక్తులకు త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళా శాసనాలు







రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):డోలోత్సవంలో పాల్గొని స్వామివారిని సేవించే భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయి త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. సమతా మూర్తి కేంద్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొనసాగిన డోలోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆయన మంగళ శాసనాలు అందజేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం సమతా మూర్తి కేంద్రం వద్ద 108 దివ్య దేశాల సమతా కుంభ్ తృతీయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. త్రిదండి చిన్న జీయర్ స్వామి సారథ్యంలో కొనసాగుతున్న ఈ వేడుకలు సోమవారం నాటితో 8వ రోజుకు చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొనసాగుతున్న గరుడోత్సవాలు సోమవారం నాటితో ముగిశాయి. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన డోలోత్సవం భక్తులను పరవశింపజేసింది. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడిన త్రిదండి చిన్న జీయర్ స్వామి....108 దివ్య క్షేత్రాల తృతీయ బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులకు మంగళ శాసనాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న డోలోత్సవం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. డోలోత్సవం లో పాల్గొన్న భక్తులు వారు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని చిన్న జీయర్ స్వామి చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని చిన్న జీయర్ స్వామి దిశా నిర్దేశం చేశారు.

## ఉద్యమ పోరు..... అభివృద్ధి హోరు

- పోరాటమైన .. సామాజిక సంక్షేమమైన .. చిరునామా కెసిఆర్
- ఘనంగా కెసిఆర్ జన్మదిన దిన వేడుకలు



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 17:వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పి. విటల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సాధకుడు, ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలను ఘనంగా అభిమానులు, తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కెసిఆర్ పుట్టినరోజున కేక్ కట్ చేసి, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు, కెసిఆర్ జన్మదిన సందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తో కలిసి పి విట్టల్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ లక్ష్మి, పట్లోళ్ల నర్సిములు, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యను అందిపుచ్చుకొని, లక్ష్యాలను ఏర్పరచుకొని, ఆ దిశగా కృషిచేసి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు

**మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా**



మేడ్చెల్ మల్కాజిగిరి /నగరనిజం : మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా మహిళ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ప్రభుత్వంఅందించే నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిపుచ్చుకొని, లక్ష్యాలను ఏర్పరచుకొని, ఆ దిశగా కృషిచేసి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.శామీర్ పేట్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పిజి మహిళా కాలేజీని అదనపు కలెక్టరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని, ఆ దిశగా ముందుకు సాగాలని ప్రేరణ ఇచ్చారు. తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టరు కళాశాలలోని మౌళిక వసతులను పరిశీలించారు. విద్యార్థుల పరిశోధనలను గమనించి, వారికి లభిస్తున్న వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టరు విద్యార్థులతో మాట్లాడి, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతోందా అనే విషయాన్ని కూడా ఖచ్చితంగా పరిశీలించారు. కాలేజీలోని వంటశాల, స్టోర్ రూమ్ ను పరిశీలించి, తగిన సూచనలు ఇచ్చారు.విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని సమర్థంగా సాగిస్తూ, ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకొని మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవాలని అదనపు కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఇష్రత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం




మేడ్చెల్ మల్కాజిగిరి /నగరనిజం :మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన (77) ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి ప్రజల సమస్యలను స్వీకరించిన అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యమని, ప్రజావాణి ద్వారా అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిశీలించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించాక చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ, వాటిని పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులకు ప్రజా సమస్యలపై శ్రద్ధ వహిస్తూ, వాటిని తగిన విధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరనిజం

18 మంగళవారం,ఫిబ్రవరి,2025

# రాము గౌడ్‌కు ఘనంగా నివాళి అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ జగన్ గౌడ్ సోదరుడు రాము గౌడ్
- జగన్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత నీరటి రాజు ముదిరాజ్ ప్రగాఢ సంతాపం.



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఘాన్సీమియా గూడ మాజీ సర్పంచ్ జగన్ గౌడ్ సోదరుడు రాము గౌడ్ కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ ఘనంగా నివాళి అర్పించారు. సోమవారం నాడు గండిగూడలో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ నేత రాజు ముదిరాజ్ తదితర నేతలు .... రాము గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని గండిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, స్థానిక మాజీ సర్పంచ్ సీహెచ్ జగన్ గౌడ్ సోదరుడు రాము గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యం లో సోమవారం నాడు రాము గౌడ్ దశదినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాము గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించి జగన్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రాము గౌడ్ అనారోగ్యంతో మృత్యువాత పడడం అత్యంత బాధాకరమన్నారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు హితవు



మేడ్చెల్, ఫిబ్రవరి 17,(నగరనిజం ప్రతినిధి):: మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సోమవారం మేడ్చెల్ మండలంలోని కిష్టాపూర్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజీ (బాలికలు)ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్, విద్య అత్యంత ముఖ్యమని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది మొదటి అడుగు అని చెప్పారు. పరిస్థితులు అనుకూలంగా లేకున్నా, కష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థినులకు సూచించారు.కష్టపడి చదివి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించాలని, భవిష్యత్తులో ఏమి చదవాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, భవిష్యత్తులో ఏ గ్రూపు ఎంచుకుంటారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యకు సంబంధించిన అవసరమైన సలహాలను అందించి, మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహించారు.సిలబస్ పూర్తి అయిందా? రివిజన్ ఎలా జరుగుతోంది? స్కూల్ లో వసతులు ఎలా ఉన్నాయి? భోజనం సరిపోతుందా? వంటి అంశాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో టేబుళ్లు, కుర్చీలు సరిపడా ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని పరిశీలించి, వంటలను తనిఖీ చేశారు.స్కూల్ ప్రిన్సిపల్ లలిత, జోనల్ ఆఫీసర్ రజిత స్కూల్ లో మేజర్, మైనర్ మరమ్మతులకు నిధులు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆయన కొత్త డ్రైనేజీ పైప్ లైన్, కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం, వసతి గృహ మరమ్మత్తులు, విద్యుత్ సమస్యల పరిష్కారం, టాయిలెట్ మరమ్మత్తులు, దోమల నివారణ కోసం మెష్ ఏర్పాటు, ఫ్లోరింగ్ వంటి పనులకు అయ్యే ఖర్చుల అంచనాలను సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. స్కూల్ పరిసరాల్లో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చెల్ తహసీల్దార్ శైలజ, ఉపాధ్యాయులు, అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారం



రంగారెడ్డి,ఫిబ్రవరి 17(నగరనిజం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలసి ఫిర్యాదులను స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ నుండి 41, ఇతర శాఖలకు 23, మొత్తం 64 దరఖాస్తులు అందాయి.అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ల మరమ్మత్తులు చేయించి తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. లీకేజీలపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే పరిష్కరించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మండల మున్సిపల్ పరిపాలనలో అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యల నివారణకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.అధికారులు నీటి పంపులు, మోటర్లు, వాల్వులు, పైపులకు సంబంధించిన మరమ్మతులను వెంటనే చేపట్టి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నీరు వృధా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రౌండింగ్ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజానేత మలిపెద్దికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినశేరి సవితారెడ్డి



మేడిపల్లి,ఫిబ్రవరి17(నగరనిజం)ప్రజానాయకుడుజన హృదయ నేత,మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలుశేరి సవితారెడ్డిమర్యాదపూర్వకంగావారినివాసంలోకలిసిపూల మొక్కనుఅందజేసి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేరిసవితారెడ్డిమాట్లాడుతూ... మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మలిపెద్ది సుధీర్ రెడ్డి కి కాంగ్రెస్ కుటుంభం అండగాఉంటుందని అన్నారు.ఆయురారోగ్యాలతో కలకాలం నిలవాలని మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి,ప్రజలకుసేవచేయాలనిఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పీర్జాదిగూడమాజీమేయర్ అమర్ సింగ్,జర్నలిస్ట్ శేరి కరుణాకర్ రెడ్డి,పోచారంమునిసిపల్ యూత్ నాయకులు యుగేందర్ పాల్గొన్నారు.

## మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి,ఫిబ్రవరి17(నగరనిజం):మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, పీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగాఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,సుభాష్ నాయక్,అనంత రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పులఅంజిరెడ్డి,పాశం బుచ్చి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు,అభిమానులు ఈ వేడుకలో భాగమయ్యారు.ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్ రెడ్డిప్రజలకు అందించినసేవలనుకొనియాడుతూ,భవిష్యత్తులోమరిన్నివిజయాలనుసాధించాలని అందరూఆకాంక్షించారు.

## కొత్తపేటలోని పిల్లర్ నెంబర్ 1589 వద్ద వస్త్రం షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం



హైదరాబాద్,ఫిబ్రవరి17(నగరనిజం): కొత్తపేటలోని పిల్లర్ నెంబర్ 1589 వద్ద ఉన్న కొత్త వస్త్రం షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాల్ యజమాన్యం, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలించిన అనంతరం, మాల్ యజమాన్యం మాట్లాడుతూ, "ఈ మాల్ ప్రారంభం కేవలం వ్యాపారంలో భాగంగా కాకుండా, స్థానిక ప్రజల అవసరాలను తీర్చడం, నాణ్యమైన వస్త్రాలు అందించడం మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించడం మా ప్రధాన ఉద్దేశం" అని తెలిపారు.ఈ కొత్త షాపింగ్ మాల్‌లో పట్టు, బనారసి, ఫ్యాన్సీ చీరలు, కంచి, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్ ఫాబ్రిక్, కంచి, రా సిల్క్, జమావర్, బ్రోకేడ్, ఘాగ్రా, పంట పైభాగాలు, స్ట్రెయిట్ కట్ కుర్తీలు, సూట్‌లు వంటి అనేక రకాల వస్త్రాలు, డిజైన్లు, నూతన స్టైల్స్ అందుబాటులో ఉంటాయని మాల్ యజమాన్యం ప్రకటించింది.ప్రారంభోత్సవంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని, కొత్త షాపింగ్ మాల్‌ను సందర్శించారు.

## శివ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





చైతన్యపురి/నగర నిజం : తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని ఆదర్శ అనాథ ఆశ్రమంలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి అల్పాహారం, పండ్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం శివ ప్రకాష్ మాట్లాడుతూ కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోని ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కెసిఆర్ కోసం ఎదురుచూస్తున్నారని కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని ఇప్పుడు ఏ పథకం అందట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తోట మహేష్ యాదవ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి ,అజయ్ కుమార్, రవి యాదవ్, ప్రవీణ్ చారి,సాయి యాదవ్,సూర్య, సుబ్బు, కుందరపు రాజేష్ ,గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఫార్మ్స్‌లో సేంద్రియ పద్ధతిలో పండించబడిన చెరుకు లభ్యం






మన్సూరాబాద్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ నుండి మన్సురాబాద్ చౌరస్తా వెళ్లే దారిలో కెసిఎన్ ఫ్రెష్ ఎదురుగా ప్రొప్రైటర్లు శ్రీకాంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఫార్మ్స్ లో సేంద్రియ చెరుకు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద మిర్యాలగూడ కామారెడ్డి పల్లి లోని తమ వ్యవసాయ క్షేత్రం నుండి సేంద్రియ పద్ధతిలో పండించబడిన చెరుకు అందుబాటు ధరల్లో సరికొత్త రుచితో, ఫ్రెష్ గా లభిస్తాయని అన్నారు. చెరుకు ఆర్డర్లపై అందిస్తామని అలాగే ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి చెరుకు రసం విక్రయిస్తామని తెలిపారు. ఇది ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం అందరికీ ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రియ పద్ధతిలో తయారుచేసిన చెరుకు రసం అందించడమేనని పేర్కొన్నారు. అలాగే స్విగ్గి, జొమాటో ద్వారా కూడా తాము చెరుకు రసం పంపిస్తామని అన్నారు. కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మరిన్ని వివరాల కొరకు 9848483283, 9848284452 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE



వికారాబాద్/నగరనిజం: వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లి గ్రామం లక్ష్మీ నగర్ తండాకు చెందిన అడ్వకేట్ రమేష్ నాయక్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఆయన ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ , రమేష్ నాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనకు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ మరియు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోదాడలో వికసిత్ భారత్ వికసిత్ బడ్జెట్ సమావేశం



సూర్యపేట/నగరనిజం: సూర్యపేట జిల్లా, కోదాడ: వికసిత్ భారత్ వికసిత్ బడ్జెట్ అంశంపై కోదాడలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ హాజరై, అభివృద్ధి లక్ష్యాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుర్రం చెన్నకేశవరెడ్డి, బోసుపల్లి ప్రతాప్, విశ్రాంత ఉపాధ్యాయులు రవీందర్ రావు, గోపాల్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బడ్జెట్‌లో రైతులు, మట్టిపరుగుల రంగం, చిన్నతరహా పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధికి కేటాయించిన నిధులపై సమగ్రంగా చర్చించారు.ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "వికసిత్ భారత్ లక్ష్యం సాధన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగించేది. సూర్యపేట జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల జీవితాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు.ఈ బడ్జెట్‌లో పేదలు, రైతులు, మధ్య తరగతి ప్రజల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌లు, ఉపాధి కల్పన, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారు. వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, రైతులకు మద్దతు ధర పెంపు,మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ నిధులు, ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం, స్టార్టప్‌లు, మైక్రో, స్మాల్ బిజినెస్‌లకు ప్రత్యేక రాయితీలు ఆరోగ్య, విద్య రంగాలకు అధిక ప్రాధాన్యత,ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు బడ్జెట్ ప్రాధాన్యతను వివరిస్తూ, స్థానిక అభివృద్ధి కోసం దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సామూహిక కృషి అవసరమని వారు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం విజయవంతంగా ముగియగా, హాజరైన ప్రతి ఒక్కరూ బడ్జెట్‌పై చర్చలు ఉత్సాహంగా నిర్వహించారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



బడంగ్పేట్ ఫిబ్రవరి 17 (నగర నిజం)తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడీ రామిరెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ చౌరస్తాలో పార్టీ నేతలు,కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేశారు.తెలంగాణ ప్రజలందరూ మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని తెలిపారు.తెలంగాణ ప్రజలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దోచుక తింటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శలు గుప్పించారు.దేశంలో ఎక్కడా లేని సంక్షేమం, అభివృద్ధి ఫలాలను గత పది సంవత్సరాల్లో కెసిఆర్ తీసుకువచ్చారని ప్రజలు ఇప్పటికీ వాటిని గుర్తు పెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. భవిష్యత్ మొత్తం బీఆర్ఎస్ పార్టీ దేనిని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్య గంటి అర్జున్, మాజీ కార్పొరేటర్లు, పెదబాయి ఆనంద్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, ముత్యాల కృష్ణ, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబాయి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వంగటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలలికల నెరవేర్చిన తెలంగాణ ప్రదాత కేసీఆర్ జన్మదిన వేడుకలు



దిల్సుక్నగర్ ఫిబ్రవరి 17 (నగర నిజం)కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ముఖ్య అతిథి మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్లోని హరిపురి కాలనీలో మొక్కలు నాటి అనంతరం అల్మాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష పాడ్స్ , పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాత కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు ముఖ్యమంత్రిగా ఉన్న పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని వారు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం 14 సంవత్సరాలు ఉద్యమం చేసిన చరిత్ర కెసిఆర్ దేనని వారన్నారు. చావు నోట్లో తలకాయ పెట్టి నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వివిధ విభాగాలలో అభివృద్ధి చేసి భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీర్చిన ఘనత కేసిఆర్ గారికి దక్కుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సాజిద్, పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కురుమ, మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి, అనురాధ, యాదమ్మ, బుజ్జి బాయి, హరిపురి కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అమ్డాపూర్ గ్రామంలో వైభవంగా రక్తమైసమ్మ నూతన విగ్రహాల ర్యాలీ సంబరాలు



మొయినాబాద్,17(నగర నిజం): వివిధ ప్రాంతాల ప్రజలకు భక్తులకు కొంగు బంగారంగా కోరిన కోరికలు తీరుస్తు మొక్కులు మొక్కుకున్న వారికి ఆదర్శ అమ్మవారిగా నిలుస్తున్న అమ్లాపూర్ రక్తమైసమ్మ దేవత నూతన విగ్రహాల ఉత్సవ ర్యాలీ అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామంలో రక్తమైసమ్మ దేవాలయం అమ్మవారు భక్తులకు కొంగుబంగారంగా కోరిన కోరికలు తీరుస్తున్న అమ్మవారి నూతన దేవాలయ నిర్మాణం పూర్తి కావడంతో దేవాలయ గర్భగుడిలో అమ్మవారి నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం మూడు రోజుల పాటు జరగనున్నాయని ఆలయ కమిటీ నిర్వహకులు గుంటం నర్సింహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మొదటి రోజు గ్రామంలో భక్తులతో కలిసి నూతన విగ్రహాల ఉత్సవ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఇళ్లల్లోంచి నీటి బిందెలతో అమ్మవారికి సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి అమ్లాపూర్ గ్రామంలో వెలిసిన రక్తమైసమ్మ అమ్మవారి నూతన నిర్మాణ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తుల సందడి నెలకొంది. మొదటి రోజే గ్రామంలో ఏ కాలనీ, ఏ వీధి చూసిన రక్తమైసమ్మ నామస్మరణతో మారుమోగుతుంది. భక్తులు ఉదయం నుంచే దేవాలయానికి బారులుతీరుతున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ నిర్వహకులు పెద్ద ఎత్తున అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తు విచ్చేసిన భక్తులకు అన్నదాత ప్రభువులచే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో రక్తమైసమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది.

NN
NEWS
నగరనిజం